# విహారుచెప్పింది నిజమే

మీరుచెప్పినది అక్షరాలానిజమే గువుగారూ! అనిరు అంటూ నవ్వుతూ చాపమీదకూలబడింది శ్యామల,

యేదో చెప్తాను శ్యామా? వినేవారున్నారుగదా అని చెప్తాను కొంతమందిరై టర్సు! తమరచనలు వేసేవారున్నారు గదా అని రచిస్తువుంటారు చదువరులున్నారని కొంతమంది వ్రాస్తారు యేమిచెప్పానో గుర్తులేదు యెలా తెలుసుకున్నావు? అనడినేంది రాజమ్మ గురువు కిచన్‌లో నేలమీదకూచుని కూర తరుగుతున్నది.

మొదటేమో నల్లవాడిని నమ్మకు అన్నారు అక్కడేమో నల్లవాడంటే కృష్ణుడని భారతంలో చెప్పారు అన్నారు డిగ్రీ వచ్చింది పుద్యోగం వెలిగించాలి మోసం గ్రహించటమెలా? జనరల్ నాలెడ్జ్ కలిగేట్టు చూడండి మనిషితత్వం యెలాతెలుస్తుందని అడిగాముగురూ?

యేం చెప్పేనూ? కూరవేయించటానికి నిలబడి స్టౌ వెలిగించింది రాజమ్మ?

శ్యామలగూడా లేచి వచ్చి గురువుగారి పక్కన నిలబడి, చేతులు వెనక్కి పెట్టుకుని కదులుతూ చెప్పకెళ్ళింది,

తలతడవిబాసచేసిన వెలయాలిని నమ్మరాదని శతక కారుడే అన్నాడన్నారు.

నాకు తెలిసినవి చెప్ప లేదూ పుస్తకాల్లోవేనా?

శ్యామల నవుమా చెప్పకెళ్ళింది ముక్కు పీక్కనే వారిని నమ్మకు ఓకాలు ఆడించేవారిని నమ్మకు బాసింపేట వేసికూచుని ఒకతొడయెగరేసేవారిని, ముసుగు నవితించుకునేవారినీ, తర్జ

నిని తేలు కొండిలాగా పెట్టిరమ్మని పిలిచే వారినీ, విశాలంగా నవ్వేవారినీ వీరింటో దేముడున్నాడా లేదా అని అల్మారలు గూడా తీసిచూసేవారిని పుత్రచేయి వాడే అలవాటున్నవారిని, నమ్మబలుకుతూ ప్రేమ ఒలికిస్తూ చేరరమ్మని పిలిచేవారిని పోతువయసు అడిగేవారిని నమ్మకు అని చెప్పారు శ్యామల కదిలి నవ్వింది ఒళ్లంతా కదిలించుకుంటూ మాటాడేవారిని గూడానూ గురూ నమ్మద్దన్నారు అని యింకానవ్వింది.

అవన్నీ ఋజువయాయి రాజమ్మ ముక్కలు మాడ కుండా వేవడం వేయిస్తున్నది ఒకయింగ్లీషు మాటా ఒకతెలుగు మాటాడేనారినీ అని గూడా అలిస్టులో కెక్కించు శామూ? కన్యా శుల్కం అనే నాటకంలో గిరీశం అలాగే మాటాడుతాడు చాలా టక్కరి.

శ్యామల నవ్వు సంబాళించుకుంటూ అన్నాది,

ఆ ఆ, చాలావరకు ముక్కులో వేలుదూర్చి క్లీన్‌చేస్తు మాటాడే వారు మనుషుల మధ్య వడకుండాచేస్తారు ముక్కు పీక్కునేవారు తనకులాభించేట్టు ట్రిక్స్ ఛేస్తారు తేలుకొండి వేలుతో పిలిచేవారు, ఒకప్రోగ్రామ్ పెట్టిదాన్ని కేన్సిల్ చేసి డిజప్పాయింట్ చేసి వినోదిస్తారు.

రాజమ్మనవ్వింది యింకాసిని కావాలా శామూ?

చెప్పండి గురూ జనరల్‌నాలెడ్జ్ చాలా ఆనందమిస్తుంది.

తల టకీటకీ ఆడిస్తు మాట్లాడేవారు తమపని నెరవేర్చు కుని, పూదరఫెట్టి డబ్బు ప్రదేశిలొంగదీసి మరీ వెళ్ళిపోతారు, డబ్బు పూడిపడకపోతే దూషిస్తు యాసడిస్తారు,

వేపడం అయిపోయింది ముక్కలు కరకరలాడుతున్నాయి అడుగున ఆయిల్ అయిపోయింది రాజమ్మ స్టౌ ఆఫ్ చేసింది. వేపడం మీదమసాలా చల్లింది యిటూ అటూ కదిలించింది.

అన్నం తిని వెళ్లు శామా! రోజూ ఒంటరిగా తినటమే రా అన్నది అన్నీ బల్లమీదుంచుతున్నాది శామా ఆమెతోతిరుగుతూ ముగించింది.

పిల్లిలాగా చూచేవారు వెంటబెట్టుకెళ్ళి వెళ్ళిన చోటవది లేసి నువ్వెక్కడికి పోతావో నాకు తెలియదు అనేసి వెళ్లిపోతారు ఇంటివద్దదింవరు అంతబాగాయెలా పరిశీలనచేశారు గురూ!

రా. రా. కూచో శామా అనుభవం మీద చెప్పగలిగ్గాను శామాగూళ్లు తిప్పుతూ కదిలిపోతూ నడిచే వారినీ నమ్మకు కూచో వస్నెంద్దైంది అని తాను కూచున్నది గురువు.

•)•(•